ప్రకృతి వ్యవసాయాన్ని అలవరచుకోవాలి



కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

● సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

చీమకుర్తి: రైతులంతా ప్రకృతి వ్యవసాయాన్ని అలవరచుకోవాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు సూచించారు. శనివారం సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలోని 420 మంది ఎస్సీ రైతులకు ఒక్కొక్కరికి రూ.10 వేల విలువ చేసే ప్రకృతి వ్యవసాయ కిట్లు అందించారు. ప్రధానమంత్రి జాతీయ అభ్యుదయ పథకం కింద వాటిని అందించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, ఎంపీపీ బీ విజయ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శిద్దా సుధీర్‌కు శుభాకాంక్షల వెల్లువ



శిద్దా సుధీర్‌బాబుకు కేక్ తినిపిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి. పక్కన శిద్దా రాఘవరావు, కుటుంబ సభ్యులు

● శిద్దా రాఘవరావు, కుటుంబ సభ్యులు, బాలినేని ప్రణీత్‌రెడ్డితో కలిసి కేక్ కట్ చేసిన సుధీర్‌కుమార్

ఒంగోలు: టీటీడీ పాలకవర్గ సభ్యునిగా శిద్దా సుధీర్‌కుమార్ నియమితులవడంతో శిద్దా నివాసంలో శనివారం వేడుకలు నిర్వహించారు. భారీ కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయగా, వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి అతిథిగా హాజరై సుధీర్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి కేక్ తినిపించి అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులు శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి, సోదరి మన్యం సునీత, మిత్రుల సమక్షంలో సుధీర్‌కుమార్ దంపతులు కేక్ కట్ చేశారు. శిద్దా రాఘవరావు, సుధీర్‌కుమార్‌ను నగర మేయర్ గంగాడ సుజాత, సరస్వతి విద్యాసంస్థల అధినేత ఆవుల రమణారెడ్డి అభినందించారు. ఆర్యవైశ్య ప్రముఖులు భారీ గజమాలతో సత్కరించారు. అదే విధంగా శిద్దా సుధీర్‌కుమార్‌ను ఏపీ రెడ్డి సంఘం రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు పురిణి శ్రీనివాసులరెడ్డి, కొత్తపట్నం, ఇతర నేతలు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

చీమకుర్తి: శిద్దా సుధీర్‌కు సోదరుడు, ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షుడు శిద్దా సుధాకర్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలకు వంటసామగ్రి అందజేత



సామగ్రి అందజేస్తున్న ప్రతినిధులు

చీమకుర్తి: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చీమకుర్తి ఎస్‌ఎస్సీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు శనివారం గ్రైండర్, వంటసామగ్రి అందించారు. లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ బీ జవహర్, చలువాది బదరీనారాయణ ఆర్థిక సహకారంతో వాటిని అందించారు. బధిరుల పాఠశాలకు నూనె హేమసుందర్ నిత్యావసర వస్తువులు అందించారు. మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జే యాకోబు, చలువాది రమేష్, బొంతా ఏసుదాస్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

